క్లుప్తంగా

పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలి



మాజీ ఎమ్మెల్యే రమణమూర్తిరాజుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అప్పారావు

మునగపాక: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి పాటుపడాలని మాజీ ఎమ్మెల్యే యూవీ రమణ మూర్తిరాజు కోరారు. ఆయన్ను పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు పిల్లి అప్పారావు శని వారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. రమణమూర్తిరాజు మాట్లాడుతూ పదవులు అలంకార ప్రాయం కాకుండా ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మునగపాక, అచ్యుతా పురం మండలాల పార్టీ కన్వీనర్లు ఆడారి అచ్చియ్యనాయుడు, దేశంశెట్టి శంకరరావు, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపీటీసీ బోడకుర్తి గణేష్, పార్టీ నాయకులు పిన్నమరాజు వాసు, నర్మాల కుమార్, బొడ్డేడ మహేష్ పాల్గొన్నారు.

గోవిందుకు అభినందనలు



గోవిందును అభినందిస్తున్న వీసం తదితరులు

నక్కపల్లి: వైఎస్సార్‌సీపీ గ్రీవెన్స్ విభాగం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సూరాకాసుల గోవిందును పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు. కాపు కార్పొరేషన్ మాజీ డైరె క్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం గోవిందును దుశ్శాలువాతో సత్కరించి అభినం దనలు తెలిపారు. ఎంపీపీ రత్నం, జెడ్పీటీసీ కాసులమ్మ, పార్టీ సీనియర్ నాయకులు మణి రాజు, పాపారావు, సర్పంచ్‌లు వెంకటేష్, శ్రీను, ఎంపీటీసీ రాజు, గోవిందు పాల్గొన్నారు. తనకు పదవి ఇచ్చిన అధినేత జగన్‌మోహన్‌రె డ్డికి, జిల్లా అధ్యక్షుడు ముత్యాలనాయుడు, సమన్వయకర్త జోగులు, సీనియర్ నేత వీసం రామకృష్ణలకు ఈ సందర్భంగా గోవిందు కృత జ్ఞతలు తెలిపారు.

బాలికలకు రక్షణగా చట్టాలు

యలమంచిలి రూరల్: బాలికలను రక్షించేం దుకు చట్టాలు ఉన్నాయని జిల్లా బాలల హక్కుల రక్షణ కమిటీ సభ్యుడు డి. లోవరాజు తెలిపారు. కొక్కిరాపల్లి డాక్టర్ బీఆర్ అం బేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకులంలో శని వారం బాలికలకు చట్టాలపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోక్సో, బాల కార్మిక చట్టాలు, బాల్య వివాహాల నిరోధక చట్టం, ఇతర చట్టాలపై ఆయన వివరించారు. ప్రిన్సిపాల్ మళ్ల మాణిక్యం మాట్లాడుతూ బాలికలంతా గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహనతో ఉండటంతో పాటు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉం డాలన్నారు. గురుకులం బాలికలు, సంగీతం టీచర్ హరిణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

26 నుంచి రైతుల వివరాల నమోదు

పాయకరావుపేట: ఈ నెల 26వ తేదీ నుంచి రైతు సేవా కేంద్రాల ఇన్‌చార్జులు రైతుల వివ రాలు నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీఏ ఉమాప్రసాద్ తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ శాఖ ఏడీ కార్యాలయంలో వ్యవ సాయ సిబ్బంది శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల భూమి పాస్ పుస్తకం, ఆధార్ కార్డులను సేకరించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. దీని ద్వారా 14 అంకెలతో కూడిన నిర్ధారణ సంఖ్య వస్తుందన్నారు. దీనివల్ల పథకాలతోపాటు వరి విత్తనాలు, పం టలు బీమా, ఎరువులు తదితర రాయితీలు వర్తి స్తాయన్నారు. డివిజన్ పరిధిలో పాయకరావుపే ట, నక్కపల్లి, నాతవరం, కోటవురట్ల, మాకవర పాలెం తదితర మండలాలకు చెందిన వ్యవ సాయ శాఖ అధికారులు పి.ఆదినారాయణ, చిరంజీవి, సరోజిని, సిబ్బంది పాల్గొన్నారు.

కాలువల పరిశీలన

మునగపాక: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేది కలో అందిన ఫిర్యాదు మేరకు కాకరాపల్లిలో డీపీవో శిరీషారాణి శనివారం పర్యటించారు. ఇక్కడ పొలాలకు కాలువల ద్వారా మురు గునీరు రావడంతో సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు పరిశీలించారు. ఆక్రమణలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పం చాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ కొయ్యి ముసిలినాయుడు, ఈవోపీఆ ర్డీ సోమరాజు పాల్గొన్నారు. అనంతరం తోటాడ, ఒంపోలు సంపద తయారీ కేంద్రా లను పరిశీలించారు.



కోటవురట్ల: సీహెచ్‌సీలో రోగులకు పండ్లు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే జోగులు



మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజుకు కేక్ తినిపిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



యలమంచిలి రూరల్: కొక్కిరాపల్లి ప్రేమ సమాజంలో జన్మదిన వేడుకలు



సారిపల్లిపాలెంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న నర్సింహామూర్తి



పాయకరావుపేట: శ్రీరాంపురంలో కేక్ కట్ చేసిన నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంబాల జోగులు

ప్రజల గుండెల్లో రాజన్న బిడ్డ

- మాజీ ఎమ్మెల్యేలు కంబాల **జోగులు,** యూవీ రమణమూర్తి రాజు
- వాడవాడలా మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన **వేడుకలు**
- గ్రామ గ్రామాన సేవా కార్య**క్రమాలు**



మునగపాకలో కేక్‌ను కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్

పాయకరావుపేట: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల పెన్నిధి, సంక్షేమ ప్రదాత అని నియోజకవర్గ ఇన్‌చార్జ్ కం బాల జోగులు అన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు చిక్కాల రామారావు ఆధ్వర్యంలో మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహి చారు. కార్యక్రమానికి కంబాల జోగులు హాజరై కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. అనం తరం మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి దిశగా పయ నించాలంటే మనందరం మరలా జగన్‌మోహన్‌రె డ్డినే గెలిపించుకోవాలన్నారు. ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, పార్టీ జిల్లా ప్రచార విభాగం మాజీ అధ్యక్షుడు దగ్గ పల్లి సాయిబాబా, పాయకరావుపేట పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దేవవరపు రాజేష్ ఖన్నా, సర్పం చ్‌లు పన్నీరు బాబ్జి, గెద్దమూరి శ్రీనివాసరావు, వం గలపూడి రామారావు, కోడ కోటేశ్వరరావు, ఎంపీటీ సీలు నీలాపు మహేష్‌రెడ్డి, పల్లేల లక్ష్మణరావు, గారా లక్ష్మీ చక్రవర్తి, పులగల రాఘవ, పార్టీ జిల్లా కార్యదర్శులు యజ్జల సత్యనారాయణ, దేవవరపు వెంకటేశ్వరరావు, శ్రీరాంపురం గ్రామ శాఖ అధ్య క్షుడు తిరుమలరాజు నర్సింహారాజు, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కొంకిపూడి రామకృష్ణ, మండల బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు పక్కుర్తి లోవ, బోడపాటి గోవిందు, మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పెనుమత్స నాగేశ్వరరావు, చిరం జీవిరెడ్డి, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

- పాయకరావుపేట పట్టణంలో పార్టీ పట్టణ అధ్య క్షుడు ధనిశెట్టి మహేష్ ఆధ్వర్యంలో జగన్ మోహన్ రెడ్డి జన్మదిన కేక్ కట్ చేసి, పీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగతా భవానీ శ్రీని వాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు పిరాధి రాజు, పంచాయతీ సభ్యులు జగతా శ్రీను, నాయకులు నెలపర్తి నాగరాజు, బొడ్డా శ్రీదేవి, వులి సీతా రత్నం, అన్నవరం దేవస్థానం మాజీ డైరెక్టర్ దోమాడ సుందరరావు పాల్గొన్నారు.

కోటవురట్ల: రాష్ట్ర ప్రజల గుండెల్లో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుస్థిర స్థానాన్ని ఏర్పరుచు కున్నారని మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలను మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో శనివారం ఘనంగా నిర్వహించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో వైఎ స్సార్ విగ్రహం వద్ద వేడుక నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్ఎస్ సీతారామరాజు మహానేత విగ్ర హానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనం తరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు. స్థానిక సీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బిస్కట్ ప్యాకెట్లు పంచారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, ఆర్ఎస్ సత్యనారా యణరాజు, ఆర్ఎస్ లక్ష్మీ నరసింహరాజు, ఎం పీటీసీ పెట్ల రాంబాబు, సర్పంచులు బి.అనిల్‌కు మార్, కొరుప్రోలు శివకుమార్, పైల శివరాం, సిహెచ్.గోపాలకృష్ణ, కె.వరహాలబాబు, ఉప సర్పం చ్ గవ్వా రాధాకృష్ణ, పార్టీ నాయకులు గెంజి వెం కటరమణ, ఎస్.వి.రమణమూర్తి, కొరుప్రోలు రమణ, దొడ్డి రమేష్, సిహెచ్.పాత్రునాయుడు, కొమారు రమణ, కరెడ్ల సాయి, గోవిందు, ఆర్.వెం కటరావు, నిమ్మల కృష్ణారావు, ఖుదా బాషా, పైల నాని, శానాపతి రామునాయుడు, గొల్లు చిట్టి బాబు, నానాజీ, శెట్టి బాబ్జీ పాల్గొన్నారు.

- కె.వెంకటాపురంలో ఎంపీటీసీ కాళ్ల రత్నం, మాజీ సర్పంచ్ పైల శ్రీరామ్మూర్తి, గొల్లు శ్రీనివా సరావు, పార్టీ నాయకులు వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి వేడుక నిర్వహించారు.

ఎస్.రాయవరం: గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు తలెత్తుకునేలా మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ప్రభుత్వంలో సంక్షేమ పథ కాలు అమలు చేశారని మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మండలంలో అడ్డురోడ్డు క్యాంపు కార్యాలయం వద్ద జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం పార్టీ నేతలు పెనుగొల్లు పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. ఎస్.రాయవరం వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వారాంతపు అన్న సమారాధ నకు మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు ఆర్థిక సాయం చేశారు. అంతకు ముందు జగన్‌మోహన్ రెడ్డి సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆల యంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, పార్టీ జిల్లా కమిటీ మెంబర్ కొణతాల శ్రీనివాస రావు, సర్పంచ్‌లు కర్రి సత్యనారాయణ, దూళి శ్రీని వాసరావు, పాలపర్తి పాపారావు, శానాపతి శ్రీరా ములు, కొప్పిశెట్టి సత్యం, కోశెట్టి వెంకటరమణ, మైలపల్లి శ్రీనివాసరావు, మల్లే లోవరాజు, ఎంపీటీ సీలు బాలం సూరిబాబు, బైపా శ్రీనివాసరావు, నాయకులు అద్దేపల్లి బొజ్జన్న, మధువర్మ, యేజర్ల సీతారామరాజు, చింతలపాటి మణిరాజు, వియ్యపు వరహాలరావు, గరగా శ్రీనివాసరావు, పోచిన నరేష్, ఉద్దండం సూర్యనారాయణ, వెదుళ్ల బంగారి, బాలం సూరిబాబు, చేకూరి శ్రీరామరా జు, వర్మరాజు, శిగటాపు జోగిరాజు, నల్లపరాజు వెంకటరాజు, చోడిపల్లి గోవిందు పాల్గొన్నారు.

నక్కపల్లి: మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహిం చారు. నక్కపల్లిలో పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో ముందుగా మహానేత వైఎస్ రాజశేఖ ర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం బర్త్‌డే కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసు లమ్మ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం వైస్ ఎంపీపీలు వెలగా ఈశ్వరరావు, వీసం నానాజీ, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు ఏ మణిరాజు, పీ పాపారావు, సర్పంచ్‌లు రత్నకుమారి, సాదిరెడ్డి శ్రీను, పీ వెంక టేష్ వెదుళ్ల రమణ, కే చిట్టిబాబు, సురేస్‌రాజు, ఎం పీటీసీలు గంటా తిరుపతిరావు, తంగెళ్ల కృష్ణ, పక్కు ర్తి రమణ, నిట్ల గోవిందు, బచ్చలరాజు, తోట సత్తి బాబు, గొర్ల గోవిందు, వీ కాసుబాబు, నీటి సం ఘం చైర్మన్లు సూరిబాబు, కే ఈశ్వరరావు, ఉప సర్పంచ్‌లు వేగేశ్న చంటి, వీసం రాజు, పార్టీ జిల్లా గ్రీవెన్స్ విభాగం అధ్యక్షుడు సూరాకాసుల గోవిం దు, సీనియర్ నాయకులు మనబాల తాతారావు, ఎం అప్పలరాజు, పోతంశెట్టి బాబ్జి, జీ ప్రకాష్, ఎల్లేటి సత్తిబాబు, కాకర వెంకటరావు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ..

పార్టీ మండలాధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి ఆధ్వ ర్యంలో సారిపల్లిపాలెంలో జగనన్న జన్మదిన వేడుకలు జరిగాయి. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. నక్కపల్లి ఏరియా ఆస్పత్రిలో రోగులకు పాలు, రొట్టెలు పంచిపెట్టారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అల్లు రమణ, గొర్ల నర్సింహమూర్తి, వీపు శ్రీను ముసలయ్య, ఎంపీటీసీ లొడగల చం ద్రరావు, బాబూరావు పాల్గొన్నారు.

అచ్యుతాపురం: యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చా ర్జి యూవీ రమణమూర్తి రాజు ఆధ్వర్యంలో మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం అచ్యు తాపురంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజు కేక్ కట్ చేశారు. అనంతరం మోసయ్యపేటలోని ఇంటి గ్రేటెడ్ వికలాంగుల ఆశ్రమంలో కేక్ కట్ చేశారు. ఆశ్రమంలో పిల్లలకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. దివ్యాంగుడైన ఎనిమిదో తరగతి విద్యార్థి దుర్గాప్రసాద్‌కు మాజీ ఎమ్మెల్యే కన్నబాబు ట్రైసైకిల్ అందజేశారు. పార్టీ అచ్యుతాపురం మండ లాధ్యక్షుడు దేశంశెట్టి శంకర్‌రావు, మునగపాక మం డలాధ్యక్షుడు ఆడారి అచ్చింనాయుడు, మునగపాక జెడ్పీటీసీ పెంటకోట సోము సత్యనారాయణ, కోన బుజ్జి, ఎంఎస్, నర్మాల కుమార్, పిన్నమరాజు వాసు, బలిరెడ్డి శ్రీను, వాసుపల్లి శ్రీనివాసరావు తది తరులు పాల్గొన్నారు.



నక్కపల్లిలో జగనన్న జన్మదిన వేడుకలకు హాజరైన అభిమానులు, కార్యకర్తలు

సేవా కార్యక్రమాలతో స్ఫూర్తి చాటిన నాయకులు

యలమంచిలి రూరల్: జననేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం యల మంచిలిలో ఘనంగా జరిగాయి. ఎంపీపీ బోదెపు గోవింద్ ఆధ్వర్యంలో కొక్కిరాపల్లి ప్రేమ సమాజంలో వృద్ధులకు, అనాథలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. తొలుత పిల్లలతో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, కొల్లి త్రినాథ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు బెజవాడ నాగేశ్వ రావు, అర్రెపు సత్యగుప్తా, సర్పంచులు గొన్నాబ త్తుల శివ, మర్రి రాజు, అప్పలనాయుడు, పందు, తోకల రాజు, మండల కోఆప్షన్ సభ్యుడు సిద్ధా సూకేశ్వర్రావు, కంటే శ్రీను, కరణం రవి, వీసం బంగారి, యడ్ల శ్రీను, వార్డు కౌన్సిలర్లు గొర్లి వెం కట్, పిట్టా సత్తిబాబు, పండూరి హరినాథ్, రాపేటి సంతోష్, పిల్లా త్రినాథ్, పాలరౌతు నర్సింగరావు, కోరుబిల్లి శ్రీను, కొటారు కొండ బాబు, సుంకర మరిణేశ్వర్రావు పాల్గొన్నారు.



పాయకరావుపేట పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన నాయకులు

అచ్యుతాపురం: వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి బొ డ్డేడ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం అచ్యుతాపురం మండలం కొండకర్ల ఇఖ్వా ఫౌండేషన్‌లో మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వ హించారు. అనాథ పిల్లలు, దివ్యాంగులకు చాక్లెట్లు, బిస్కెట్లు పంచిపెట్టారు. మధ్యాహ్నం వారికి భోజనాన్ని సమకూర్చారు. ఫౌండేషన్ నిర్వ హణకు అవసరమైన సాయం చేస్తామని బొడ్డేడ ప్రసాద్ హామీ ఇచ్చారు. నాయకులు కోట్ని శివ, ఎం సూర్యనారాయణ, మునగపాక మండల అధ్య క్షుడు ఆడారి అచ్చింనాయుడు, రవీంద్ర రాజు, పిన్నమరాజు వాసు, ఈత బాబూరావు, కిరణ్, నగి రెడ్డి నాగేశ్వరరావు, పీలా నర్సింగరావు, దొడ్డి కృష్ణ, శరగడం జగ్గారావు, ధర్మిరెడ్డి నాగేశ్వరరావు, కిరణ్, బుద్ద వెంకట సత్యరాములు పాల్గొన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డి పాలన సువర్ణయుగం

మునగపాక: బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ అన్నారు. శనివారం మునగపాకలోని పార్టీ కార్యాల యంలో బొడ్డేడ ప్రసాద్ కేక్ కట్ చేసి వైఎస్ జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జగన్ పాలన సువర్ణయుగంగా నడిచిందన్నారు. పార్టీ శ్రేణులు దాసరి అప్పారావు, నరాలశెట్టి సూర్యనారాయణ, కోనపల్లి రామ్మోహనరావు, సుందరపు తాతాజీ, ఇల్లా నాగేశ్వరరావు, మద్దాల వీరునాయుడు, ధన శ్రీను, రామజోగినాయుడు, శరగడం జగ న్నాథరావు, భీశెట్టి గంగప్పలనాయుడు, బొడ్డేడ శ్రీనివాసరావు, దిమ్మల అప్పారావు, ద్వారం జానకీ, బొద్దపు శ్రీరామమూర్తి, మొల్లేటి నారాయ ణరావు, ఆడారి కాశీబాబు, దొడ్డి బుజ్జి, పరమేష్, గుంట్ల అప్పారావు, రాయి బుజ్జి, చిరంజీవి, శీరా రమణమ్మ, అరిగా శ్రీను, కాండ్రేగుల జగన్, రవీం ద్రరాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

- చూచుకొండలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం రాత్రి ఘనం గా నిర్వహించారు. సర్పంచ్ దొడ్డి సూరప్పా రావు, ఎంపీటీసీ కాండ్రేగుల కిరణ్‌కుమార్, పీఏ సీఎస్ మాజీ చైర్‌పర్సన్ పెంటకోట హరేరామ తదితరులు జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

రాంబిల్లి (యలమంచిలి): రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నగి రెడ్డి మురళీకృష్ణ, గేదెల శ్రీను, మురకాడ అప్ప న్నదొర, కట్టుబోలు బాబూరావు, కుమ్మరాపల్లి శ్రీను, మర్రిపాలెం బాబూరావు, తెరువుపల్లి, శ్రీను, గవరయ్య పాల్గొన్నారు.



రాంబిల్లి మండలం దిమిలిలో జన్మదిన వేడుకలో యలమంచిలి ఎంపీపీ గోవింద్



ఎస్.రాయవరం: పెనుగొల్లు పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంచుతున్న నాయకులు

అభివృద్ధి పనులపై ఏకపక్ష తీర్మానాలా?

- గోకులాలు కూటమి పార్టీ నేతలకేనా?
- రాంబిల్లి మండల సర్వసభ్య సమావేశంలో నిలదీసిన ప్రజాప్రతినిధులు



గ్రామాల్లో సమస్యలపై అధికారులను నిలదీస్తున్న ప్రజాప్రతినిధులు

రాంబిల్లి (యలమంచిలి): గ్రామాల్లో సర్పంచ్‌లకు తెలియకుండా కూటమి నేతలు చెప్పినట్లుగా అభివృ ద్ధి పనుల తీర్మానాలు ఎలా చేస్తారని అధికారులను సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నిలదీశారు. రాంబిల్లి మం డల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ గొట్టుము క్కల శిరీష అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగింది. ముందుగా గత సమావేశంలో సభ్యులు చర్చించిన అంశాలు సమస్యల పరిష్కారంపై ఎంపీడీవో జయమాధురి సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం సభ ప్రారంభంలోనే అధికారుల తీరుపై సర్పంచ్‌లు, ఎం పీటీసీలు గ్రామాల్లో సమస్యలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయ అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని, అభివృద్ధి పనుల విషయం తమకు తెలియకుండా కూటమి నేతలతో తీర్మానాలు చేస్తున్నారని ఆగ్రహించారు. మండలంలో కూటమి నేతల సిఫార్సుల మేరకు గోకులం షెడ్లు ఇస్తున్నా రన్నారు. గ్రామాల్లో అర్హులకు అందలేదన్నారు. కోళ్లకు వ్యాధులు ఎక్కువగా ప్రబలుతున్నాయని నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఫార్మా పరిశ్రమల వల్ల వస్తున్న కాలుష్యంతో కృష్ణంపాలెం, లాలంకోడూరు తదితర గ్రామాల్లో ప్రజలు అనా రోగ్యం పాలవుతున్నారని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశానికి కొంతమంది అధి కారులు గైర్హాజరయ్యారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ధూళి నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం



నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పాయకరావుపేట: గణిత మేధావి శ్రీనివాస రామా నుజన్ జయంతి సందర్భంగా శనివారం పెదరాం భద్రపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత దినో త్సవం నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన పలు నమూనాలు, పజిల్స్ ప్రదర్శించారు. గణిత చిత్రాలతో రంగవల్లికలు వేసి, పలు స్కిట్స్, నృ త్యాలు ప్రదర్శించారు. ప్రతిభ చూపిన వారికి బహు మతులు అందజేశారు. గణిత ఉపాధ్యాయులు ఐ.శి వాజీరావు, జి.భావనారాయణ, ఇతర ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ పనుల పరిశీలన

పాయకరావుపేట: మండలంలో పీఎల్‌పురం గ్రామ పరిధి కాలనీల్లో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను ఎంపీడీవో జయప్రకాష్‌రావు శనివారం పరిశీలిం చారు. పనులు చురుగ్గా చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఈవోపీఆర్డీ చంద్రశేఖర్‌తో కలిసి నామవరం అంగన్‌వాడీ కేంద్రంలో వాక్సినేషన్ రికార్డులను పరిశీలించారు.

పరిశుభ్రత పాటించాలి

కోటవురట్ల: ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని మండల ప్రత్యేకాధికారి జి.ప్రసాద్ కోరారు. స్థానిక సీతారామరాజు నగర్‌లో శనివారం ప్రత్యేక పారి శుధ్య డ్రైవ్ నిర్వహించారు. డ్రైనేజీలలో పూడికలు తీయించి చెత్తను తొలగిం చారు. ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు, కార్యదర్శి పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ వితరణ



వాటర్ ప్యూరిఫైర్‌ను అందజేస్తున్న దాతలు ఈశ్వరరావు, సునీత

మునగపాక: కుమారపురం పాఠశాలకు అదే గ్రామా నికి చెందిన దోసపాత్రుని ఈశ్వరరావు, సునీత దం పతులు రూ.11 వేల విలువ చేసే వాటర్ ప్యూరిఫైర్‌ను ఫైర్‌ను వితరణగా అందజేశారు. దోసపాత్రుని సాయిప్రణీత్ వర్ధంతి సందర్భంగా విద్యార్థులు సురక్షితమైన మంచినీరు తాగేందుకు వీలుగా శనివారం దీన్ని తమవంతు సాయంగా అం దజేశారు. హెచ్ఎం ఆదినారాయణ, సీఆర్ఎంటీ లక్ష్మీనారాయణ మధు, వరహాలు, పీఎంసీ చైర్మన్ కంచి ప్రసాద్ తదితరులు అభినందనలు తెలిపారు.

అంగన్‌వాడీ టీచర్ మృతికి సంతాపం

అచ్యుతాపురం: తిమ్మరాజుపేట అంగన్‌వాడీ టీచర్ భీమిశెట్టి లక్ష్మి మృతికి శనివారం పలువురు సం తాపం ప్రకటించారు. యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మారిశెట్టి వెంకట అప్పారావు, మారిశెట్టి వెంకట అప్పారావు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

బీసీ కాలనీలో తుప్పల తొలగింపు



జేసీబీ సాయంతో తుప్పల తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..

మునగపాక: స్థానిక బీసీ కాలనీలోని ప్రభుత్వ స్థలంలో జేసీబీ సాయంతో తుప్పలు తొలగిం చారు. ఇక్కడ తుప్పల వల్ల విష సర్పాలు సం చరిస్తున్నాయంటూ కాలనీ వాసులు భయాం దోళన గురవుతున్నారు. ఈ విషయమై ఈ నెల 16న తుప్పలతో తిప్పలు పేరిట సాక్షిలో కథనం రావడంతో అధికారులు స్పందించారు. శనివారం వారు జేసీబీ సాయంతో తుప్పలను తొలగించే పనులు చేపట్టారు. దీం తో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఎస్.రాయవరం: కొరుప్రోలు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో భీమవరం, గోకులపాడు గ్రామాల్లో ఆదివారం విద్యుత్ సర ఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజశేఖర్ తెలిపారు. చెట్టుకొమ్మలు తొలగింపులో భాగంగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు చెప్పారు.

స్వచ్ఛతా హీ సేవలో భాగస్వాములు కావాలి

యలమంచిలి రూరల్: స్వచ్ఛతా హీ సేవలో భాగంగా పట్టణంలోని పెంజెరువు పరిసరాల్లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది శనివారం వ్యర్థాలు, చెత్త తొలగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ బీజేఎస్ ప్రసాదరాజు పిలుపునిచ్చారు. మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, ఏఈ గణపతి సుబ్బారావు, మేనేజర్ కే విజయ్ కుమార్, వార్డు కౌన్సిలర్లు కొటారు కొండబాబు, జేజుబాబు, మజ్జి రామకృష్ణ పాల్గొన్నారు.

రాంబిల్లి (యలమంచిలి): పరిసరాల పరిశు భ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి కోరారు. రాంబిల్లి, పెదకలవలాపల్లి, రాజకోడూరు తదితర గ్రామాల్లో ఎంపీడీవో జయమాధురి, మండల కార్యాలయ సిబ్బంది, తదిరులతో కలసి స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈవోపీఆర్డీ సన్యాసిరాజు, పంచాయతీ కార్యద ర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మునగపాక: ప్రతి ఒక్కరూ బాధ్యతగా పారిశుధ్యం మెరుగునకు పాటుపడాలని ఎంపీ డీవో ఎం.ఉషారాణి కోరారు. మునగపాకలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ఆమె పాల్గొ న్నారు. సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఈవో పీఆర్డీ సోమరాజు, కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.